# పోలింగ్‌కు అంతా రెడీ



అయిజ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రం

- జిల్లాలో 593 పోలింగ్ కేంద్రాలు
- మొత్తం 4,94,543 మంది
- పురుషులు 2,43,895, మహిళలు 2,50,629
- 20 మోడల్ పోలింగ్ కేంద్రాలు

గద్వాల, నవంబర్ 29 : నేడు జోగుళాంబ గద్వాల జిల్లాలో జరిగే సాధారణ అసెంబ్లీ ఎన్నికలకు జిల్లా సిద్ధమైంది. అందుకు అవసరమైనా ఏర్పాట్లు అధికారులు చేశారు. జిల్లాలో మొత్తం 593 పోలింగ్ స్టేషన్‌లు ఉన్నాయి. ఇందులో మొదటి పోలింగ్ స్టేషన్ ధరూర్ మండలంల నెట్టెంపాడ్‌లో ఏర్పాటు చేయగా 303 పోలింగ్ స్టేషన్ తూర్పుదౌదర్‌పల్లి (వేణుకాలనీలో) ఏర్పాటు చేశారు. అలంపూర్ నియోజకవర్గంలో మొదటి పోలింగ్ బూత్ ఉదండాపూర్ గ్రామంలో ఏర్పాటు చేయగా చివరి పోలింగ్ కేంద్రం 290 ర్యాలంపాడ్‌లో ఏర్పాటు చేశారు. జిల్లాలో మొత్తం ఓటర్లు 4,94543 ఉండగా అందులో పురుషులు 2,43,895 మంది ఉన్నారు. మహిళలు 2,50,629, ఇతరులు 19 మంది ఉన్నారు. జిల్లాలో పురుషుల కంటే మహిళలు 6,424 మంది ఉన్నారు. ఈ ఎన్నికల్లో మహిళా ఓటర్లే కీలకం కానున్నారు. జిల్లాలో 20 మోడల్ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా అందులో 10 గద్వాలలో, 10 అలంపూర్‌లో ఉన్నాయి. దివ్యాంగ, వృద్ధులు 25 మంది హోం ఓటింగ్ కోసం దరఖాస్తు చేసుకోగా వారి దగ్గరికి వెళ్లి అధికారులు ఓటు వేయించారు. జిల్లా వారిగా పోలింగ్ స్టేషన్‌ల వివరాలు ఇలా ఉన్నాయి.

| మండలం | పోలింగ్ స్టేషన్లు |
|---|---|
| ధరూర్ | 50 |
| కేటీదొడ్డి | 35 |
| గట్టు | 55 |
| మల్దకల్ | 52 |
| గద్వాల | 111 |
| అలంపూర్ | 35 |
| ఇటిక్యాల | 49 |
| అయిజ | 80 |
| వడ్డేపల్లి | 30 |
| రాజోళి | 33 |
| మానవపాడు | 34 |
| ఉండవెల్లి | 29 |
| **మొత్తం** | **593** |

### మండలంలో 80 కేంద్రాలు

అయిజ, నవంబర్ 29 : మండలంలోని పలు గ్రామాల్లోని 80 పోలింగ్ కేంద్రాల్లో నిర్వహించేందుకు అధికార యంత్రాంగం ఏర్పాట్లు పూర్తి పూర్తయ్యాయి. మున్సిపాలిటీతో పాటు మండలంలోని 28 పంచాయతీల్లో 67,319 మంది ఓటర్లు ఉన్నారు. అందులో పురుషులు 33, 358, స్త్రీలు 33, 958, ఇతరులు ముగ్గురు ఉన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతిపోలింగ్ కేంద్రంలో సౌకర్యాలను కల్పించారు. 80 పోలింగ్ కేంద్రాల్లో 144 సెక్షన్ అమలు చేయనున్నారు. 100 మీటర్ల వరకు ఏ ఒక్కరినీ అనుమతించకుడా తగిన భద్రతా చర్యలు తీసుకుంటున్నారు. మండలంలో 80 పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ చేయనున్నారు. ఉద యం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలి ంగ్ నిర్వహించనున్నారు.

# సమన్వయంతో పనిచేయాలి

- ఎస్పీ రితిరాజ్

గద్వాల అర్బన్, నవంబర్ 29 : ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పటిష్టంగా విధులు నిర్వహించాలని ఎస్పీ రితిరాజ్ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో బుధవారం పోలింగ్‌కు జిల్లా కేంద్రంలోని బీరెల్లిరోడ్‌లో ఉన్న ప్రియదర్శిని మహిళా డిగ్రీ కళాశాలలో పోలీసులను, సిబ్బందికి ఎస్పీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా శాంతియుతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్క పోలీస్ అధికారి కృషి చేయాలని సూచించారు. విధి నిర్వహణలో ఉన్న సిబ్బందికి, కేంద్ర బలగాలు, యూపీ, కర్నాటక బలగాలతో సమన్వయంతో పని చేయాలన్నారు. ప్రతి ప్రాంతానికి ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసినట్లు, అవి అత్యవసర సమయంలో ఘటనా స్థలానికి చేరుకుంటాయన్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ రవి, డీఎస్పీ వెంకటేశ్వర్లు, సాయుధ దళ డీఎస్పీ ఇమ్మానేయల్, గద్వాల, అలంపూర్, శాంతినగర్ సీఐలు, ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.



పోలీసులకు సూచనలు ఇస్తున్న ఎస్పీ రితి రాజ్

# అయిజకు చేరుకున్న ఈవీఎంలు, వీవీప్యాట్లు

అయిజ, నవంబర్ 29 : పోలింగ్‌కు అయిజ పట్టణంతోపాటు మండలంలోని కేంద్రాలకు ఈవీఎంలు, వీవీప్యాట్లతో బుధవారం చేరుకున్నాయి. మండలంలోని 80 పోలింగ్ కేంద్రాలకు పీవోలు, ఏపీవోలు, ఓపీవోలను నియమించగా, ప్రత్యేక వాహనాల్లో ఈవీఎంలు, వీవీప్యాట్లతో కేంద్రాలకు చేరుకున్నారు. పట్టణంతో పాటు మండలంలోని 80 పోలింగ్ కేంద్రాలకు సెక్టోరియల్ అధికారులు ప్రత్యేక పోలీస్ బలగాలతో బస్సుల్లో పోలింగ్ స్టేషన్లకు చేరాయి. గురువారం పోలింగ్ కోసం ముందస్తుగా కేంద్రాలకు తరలించినట్లు తాసీల్దార్ సాహెదా బేగం తెలిపారు. ఆయా పోలింగ్ కేంద్రాలకు బలగాలను ఎస్సై నరేశ్ కుమార్ ఆధ్వర్యంలో పటిష్టమైన భద్రతా ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.



అయిజలో ఈవీఎంలు, వీవీప్యాట్లతో సిబ్బంది



అయిజ బాలుర ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రానికి చేరుకుంటున్న పోలింగ్ అధికారులు

## వడ్డేపల్లిలో 6,955 మంది ఓటర్లు



వడ్డేపల్లిలో బ్యాలెట్ బాక్సులతో వెళ్తున్న ఎన్నికల సిబ్బంది

వడ్డేపల్లి, నవంబర్ 29 : గురువారం నిర్వహించే పోలింగ్‌కు ఎన్నికల ఏర్పాట్లను అధికారులు పూర్తి చేశారు. మండలంలో 30 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా, 120 మంది సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. మండలంలో మొత్తం ఓటర్లు 26,955 వుండగా పురుషులు 13,374, మహిళలు 13,580 మంది ఉన్నారు. బ్యాలెట్ బాక్సులు సిద్ధం చేసి ఆయాగ్రామాల కేంద్రాలకు తరలించారు. ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీసులు ప్రత్యేకంగా సిబ్బందిని ఏర్పాటు చేశారు.

## 49 కేంద్రాలకు 200 మంది సిబ్బంది



పోలింగ్ కేంద్రానికి చేరుకున్న సిబ్బందితో ఎంపీడీవో

ఇటిక్యాల, నవంబర్ 29 : అసెంబ్లీ ఎన్నికలకు మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లను పూర్తి చేసినట్లు ఎంపీడీవో రాఘువ తెలిపారు. మొత్తం 49 కేంద్రాల్లో విధులను నిర్వహించేందుకు 200 మందికి పైగా సిబ్బంది కేంద్రాలకు చేరుకున్నారని తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహణ బాధ్యతలను ముగ్గురు సెక్టోరియల్ అధికారులు ఎంఈవో రాజు, ఎంపీవో భాస్కర్ పర్యవేక్షిస్తున్నారని తెలిపారు.

## గ్రామాలకు బ్యాలెట్ బాక్సులు

అలంపూర్, నవంబర్ 29 : ఎన్నికల ఏర్పాట్లను అధికారులు పర్యవేక్షణ ఏర్పాట్లు పూర్తిచేశారు. బ్యాలెట్ బాక్సులు సిద్ధం చేసి ఆయాగ్రామాల పోలింగ్ కేంద్రాలకు తరలించామని ఏఆర్‌వో మంజుల తెలిపారు. ఆయా గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది వాటిని సరిచూసుకున్నారు.

## చేరుకున్న సిబ్బంది

ఉండవెల్లి, నవంబర్ 29 : మండలంలోని 29 పోలింగ్ కేంద్రాల్లో గురువారం ఎలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు కేంద్ర బలగాలు, స్థానిక పోలీసులు ప్రత్యేక వాహనంలో ఎన్నికల సిబ్బంది ఆయా గ్రామాలకు చేరుకున్నారు. నేడు ఉదయం 7గంటలకు నుంచి సాయత్రం 5గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తారన్నారు. 22,249 మంది ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.

## పంపకాల్లో లుకలుకలు

- ఓటమి భయంతో పంపకాలకు తెరలేపిన కాంగ్రెస్
- కీలక నేతల మధ్య మాటల యుద్ధం
- అయోమయంలో కార్యకర్తలు

గద్వాలటౌన్, నవంబర్ 29 : ఓటమి భయంతో కాంగ్రెస్ ఓటును నోటుతో కొనేందుకు పూనుకుంది... దీంతో గత రెండు రోజుల నుంచే పంపకాలు చేపట్టింది. ఓటుకు వెయ్యి, రెండు వేలు.. మూడువేలు ఇచ్చేందుకు సిద్ధమైంది. ఇక్కడే ఆ పార్టీ కీలకనేతల మధ్య పొసక లేదు. దీంతో ఒకరు వెయ్యి ఇవ్వాలనగా మరొకరు రెండు వేలు ఇవ్వాల్సిందే లేకుంటే ఓడిపోవడం ఖాయం.. మీరు మీ రాజకీయం చేత కాకపోతే రాజకీయం చేయరాదు అంటూ ఇద్దరి మధ్య తీవ్ర స్థాయిలో మాటల యుద్ధం జరిగింది. ఒకరినొకరు తోపుకునే స్థాయికి చేరుకుంది. ఈ ఘటన ఆ నోట ఈ నోట పడి ఇప్పుడు హాట్‌టాపిక్‌గా మారింది. దీంతో కీలక నేతలుగా వ్యవహరిస్తూ అన్ని తామై ముందుండి నడిపే నాయకులే ఇలా ఉంటే సామాన్య కార్యకర్తలమైన మనం వార్డుల్లో మండలాల్లో ఏమి సమాధానం చెప్పుకోవాలి అంటూ ఏ ఇద్దరు కార్యకర్తలు కలిసిన ఇదే చర్చించుకుంటున్నారు. మొన్న మన అభ్యర్థి మాట్లాడిన అహంకరమైన మాటలు ఇప్పుడే కొంపముంచ్చేటుట్లు ఉంటే...ఇప్పుడు ఈ నాయకులు ఇలా వ్యవహరించడం ఏమి సొంత పార్టీలో ఉన్న ఇంత విలువ ఉండేదేమో ఊక గాన వచ్చి ఉన్న విలువ పోగట్టుకున్నట్లు ఉంది అంటూ అవేదన వ్యక్తం చేయడం కార్యకర్తల పనైంది....